CHENNAI TELUGU NEWS TIMES

చెన్నై తెలుగు న్యూస్ టైమ్స్

13.10.2021 బుధవారం

శ్రీ రామచంద్రలో హెల్త్‌కేర్ ఇన్నోవేషన్ ఇంక్యుబేషన్ సెంటర్

బిల్లివార్తం న్యూస్: శ్రీ రామచంద్ర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హైయర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ లో మంగళవారం హెల్త్ కేర్ ఇన్నోవేషన్ ఇంక్యుబేషన్ సెంటర్ ను ప్రారంభించారు. కొత్త వైద్య ఉపకరణాల రూపకల్పనలో వెద్యాహితుల కోసం దీనిని ఏర్పాటు చేశారు. టీఐఆర్ఏసీ చైర్ పర్సన్, బయోటెక్నాలజీ, సైన్స్ అండ్ టెక్నాలజీ సెక్రటరీ డాక్టర్ రేణు స్వరూప్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దీనిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్య విశ్వవిద్యాలయంలో ఏర్పాటుచేసిన ఈ కేంద్రం ద్వారా వైద్య రంగానికి చెందిన వారు రోగుల కోసం కొత్త అవిష్కరణలు, వస్తువుల రూపకల్పన చేపట్టవచ్చని అన్నారు. ఈ సెంటర్ వారికి ఎంతగానో దోహదపడుతుందన్నారు. టీఐఆర్ఏసి స్ట్రాటజిక్ పార్ట్నర్షిప్, ఇంట్రాప్రెన్యూర్షిప్ డెవలప్మెంట్ హెడ్ డాక్టర్ మునీష్ దివాన్ మాట్లాడుతూ ఈ కేంద్రం ద్వారా రోగుల బిడిక్షను అవసరమయ్యే వస్తువుల తయారీ కోసం పారిశ్రామికవేత్తలతో సంప్రదించి కొత్త అవిష్కరణలు జరపాలని కోరారు. దేశంలో పని చేస్తున్న 60కి పైగా బయోటెక్ ఇంకుబేటర్స్ డాక్టర్లు, సర్జన్లు అనేక ఉత్పత్తులను అవిష్కరించినట్లు తెలిపారు. శ్రీరామచంద్ర రీసెర్చ్ డీన్ డాక్టర్ రవ్వా బాలకృష్ణన్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రప్రథమంగా ఏర్పాటైన ఈ కేంద్రంలో క్లినికల్ వాలిడేషన్, రాపిడ్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మెషిన్ లెర్నింగ్ చేస్తే టూల్స్ ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏస్వీ త్యాగరాజన్, అవినాసి లింగం, డాక్టర్ ముత్తు సింగారం, ఎస్ఆర్ఐఐసీ సీఈఓ హర్దీప్ ఓరా పాల్గొన్నారు.